


# విడిన మబ్బు

పెద్దిబొట్ల సుబ్బరామయ్య

'రీడింగ్ రూమ్'లోవున్న అన్ని రకాల ధినపత్రికలనూ కూలంకషంగా తిరగవేసి గాఢంగా నిట్టూర్చి నెమ్మదిగా మెట్లు ధిగి రోడ్డుమీదకి వచ్చాడు శంకరం.

ఆకాశం నీళ్ళ సంచిలా వుంది. గచ్చకాయ రంగులోవున్న మేఘాలు దట్టంగా గుమికూడి యుద్ధానికి సన్నద్ధమైన సైన్యంలా వున్నాయి. ఏ క్షణంలోనైనా చల్లనిగాలి మళ్ళవచ్చు. అప్పుడా గాలికి జలార్ద్రమైన మేఘాలు పులకరిస్తాయి. అంతలో కుండలతో కుమ్మరించినట్లు వర్షం మొదలవుతుంది. ఇక రోడ్లన్నీ జలమయం ..ఎక్కడ చూసినా నీళ్ళూ... బురదా... ఆ బురద నీటిని చిందగొట్టుకుంటూ వేగంగా వెళ్ళిపోతాయి బస్సులూ—లారీలూ...

శంకరం ఒక్కక్షణం ఆగి ఎడమచేత్తో నుదుట పడుతున్న జుట్టును పైకి సర్దుకున్నాడు. తర్వాత నెమ్మదిగా ఈల వేస్తూ ఒక్కక్షణం నిలబడ్డాడు. అతనికి అంతలో తాను ఉదయం నుంచీ చూసిన 'వాంటెడ్ కాలమ్స్' గుర్తు వచ్చాయి. ఎన్నో కంపెనీలకు ఎందరో ఉద్యోగులు కావాలి. ఆ ఉద్యోగాలకు అప్లయి చేసేందుకు ఎన్నో అర్హతలు కావాలి. తనలాగే ఎందరో ఈ దినపత్రికలను రోజూ కళ్ళలో వత్తులు వేసుకుని పరిశీలించి అప్లయి చేస్తూ వుంటారు. ఎప్పుడో ఎవరినో అదృష్టం వరిస్తుంది. మిగిలిన వారి పని మామూలే...

శంకరం జేబుల్లో చేతులు పెట్టుకుని ముందుకు నడిచాడు. ఒకచోట ఒక బడ్డీకొట్టుమీద బ్రాకెట్ జోరుగా సాగుతున్నది. ఒక డొక్క బండిలో మైక్ పెట్టుకొని ఒకే ఒక్క రూపాయతో లక్షా పాతికవేలు ఎలా సునాయాసంగా గడించి ధనవంతులు కావచ్చునో చెబుతున్నాడు. "ప్రయత్నించి చూడండి. ఈసారి ఆ చల్లని తల్లి - లక్ష్మీదేవి - మిమ్మల్నే వరించవచ్చు. టిక్కెట్టు వెల ఒకే ఒక్క రూపాయ..." అని అరుస్తున్నాడు.

అంతలో శంకరం కళ్ళు మెరిశాయి. అదే కారు. అతనికి బాగా గుర్తు. తళతళలాడుతూ, మిలమిల మెరుస్తూ, అప్పుడే దివినుండి దిగివచ్చిన బుల్లి విమానంలా వుంది. ఆ పెద్ద బట్టలషాపు ముందు ఆగి వుంది.

అతడక్కడే నిలబడ్డాడు. కొద్దిసేపట్లో లోపలి నుంచి ఒకానొక అప్సరస [illegible]పరుల కళ్ళు మిరుమిట్లు గొలిపే మెరుపు తీగలా, యువకుల హృదయాల పాలిట చురకత్తిలా, మన్మధుడి అంబుల పొదిలా యువతలికి వస్తుంది.

శంకరం మళ్ళీ ఈల వేస్తూ అటూ ఇటూ చూస్తూ నిలబడ్డాడు.

—అంతలో అతనికి తన గది గుర్తు వచ్చింది. ఆ చిన్న సందులో ఒక చిన్న గది. తలుపు తెరిస్తే రోడ్డు మీద వున్నట్టే ... నిరంతరం పక్కపాటాల్లోని వారి గొడవలు ... పక్క భాగంలో అద్దెకుంటున్న రైల్వే క్లర్కు భార్యకు ఏదో జబ్బు... ఆమె ఇరవైనాలుగ్గంటలూ మంచంలోనే వుంటుంది. ఆయన పెద్ద కూతురు ఫిఫ్తు ఫారం తప్పి ఇంట్లో

కూర్చున్నది. ఎప్పుడూ వీధి గుమ్మం నిలబడి వచ్చేపోయే వారి నీ చూస వుంటుంది. మొన్న ఎవడో పోకిరీ వె వీధిలో పోతూ ఆమెవంక చూసి ఈ వేశాట్ట... దానిమీద పెద్ద రాద్ధాం ...ఆమె అన్న ఒకడున్నాడు. వాడ తనలాగే కాలేజిలో చదువుకున్నాళ్ల "బి. ఏ. ప్యాసవడం ఎలాగా ?" తప్ప మరోటి ఆలోచించలేదు. బు బద్దలు కొట్టుకుని రాత్రీ పగలూ క్ష నిమిషమూ ఒకటే చదువు ... చివ పరీక్షవ్రాసి జ్వరం పడ్డాడు. తర్వా పరీక్షప్యాసై కొన్నాళ్ళపాటు సంతో చాడు. అప్పుడు అసలు కథ ప్రారం మైంది. సంవత్సరం నుంచీ వాడు ఉద్ గం కోసం చేసిన ప్రయత్నాలు అ ఇన్నీ కావు. అడ్డమైన చోట్లకూ అప్ల చేశాడు. రికమెండేషన్లకోసం అడ్డమై వారి కాళ్ళూ పట్టుకున్నాడు. ఇం ఇప్పటికీ అలా చేస్తూనే వున్నాడు...

ఆ రైల్వే గుమాస్తా సంగతి ... అత ప్రతిరోజూ రాత్రిపూట బాగా అ పోయి తోటకూర కాడల్లా తూలిపో ఇంటికి వస్తాడు. వచ్చి రావడంతో గొడవ మొదలు ... అందరిమీ విసుక్కుంటాడు. "నేనొక్కణ్ణి రెక్క ముక్కలు చేసుకుని కష్టపడుతూవుం ఊరికే కూర్చుని తినేందుకు సిగ్గులేద మీకు ?" అంటాడు. అప్పుడు అ ముసలితల్లి అందుకుంటుంది. పాప ఆమెకు జీవితమంతా చాకిరీతోనే స పోయింది. ఆమె కొడుకు మాటలు గొణుగుతూ "నన్ను గుర్తించే కదు నువ్వనేది ? అయిపోయింది నాయనా కాటికి కాళ్ళు చాచుకుని వున్నా కొద్ది రోజులాగు. నా పీడా విరగడ తుంది" అంటూ వుంటుంది. దాని "నిన్నెవరన్నారమ్మా ? వెధవ సొద. అక్కడ పగలల్లా గొడ్డు చాకిరీ... ఇం ఈ గోల..." అంటూ ఆయన కేక వెయ్యడం...

విమలాదేవి, ఇంకా ఆ షాపు నుంచి ఇవతలికి రాదేం చెప్మా! లో షాపు అంతటినీ కొంటున్నట్టున్నది ... ఏమో ! ఇటువంటి మాటలు ఆమె విష యంలో అతిశయోక్తులు కానే కావు. నిజంగానే ఆ షాపు అంతటినీ కొని పారేయగల సమర్థురాలు మరి ...

—అయిందా ? ఇక ఇవతలి వాటా వారి సంగతి ... ఆయనను మొదటిసారి చూసి శంకరం "ఎవరో రిటైరయిన బాపతు ..." అనుకున్నాడు. కాని ఆయ నకు నలభై అయిదేళ్ళు మాత్రమే వయస్సు. ఆ వయసుకే ఆయనకు బట్ట తల వచ్చింది. మిగిలిన కాసిని వెంట్రు కలూ తెల్లగా వెండి తీగల్లా వుంటాయి. ఆయన ఏదో ప్రైవేటు కంపెనీలో టైపిస్టు. మామూలు వేళల్లోకూడా నేల మీదనో, కుర్చీమీదనో, బల్లమీదనో



పెద్దిభొట్ల సుబ్బరామయ్య

టైపు చేస్తున్నట్టుగా వ్రేళ్ళను కదిలిస్తూ వుంటాడు. ఎవరు పలకరించినా తన బాస్‌కు సమాధానం చెప్పినట్టుగా ప్రతి మాటకూ "చిత్తం, చిత్తం" అంటూ వుంటాడు. ఆయన భార్య అయిదుగురు ఆడపిల్లల్ని కని ఆరోపిల్లను కనబోతూ చచ్చిపోయింది. పెద్ద పిల్లకు ఇరవై ఏళ్లుంటాయి. చివరిదానికి ఎనిమిదేళ్ళు. ఆయన మాటిమాటికి అందరితోనూ "ఎదిగిన పిల్ల ఇంట్లో వుంటే గుండెల మీద కుంపటి ఉన్నట్టే సుమండీ..." అంటూ వుంటాడు. ఆ పెద్దమ్మాయి పాపం చాలా బిడియస్తురాలు. మొన్న ఎప్పుడో పాలకోసం క్యూలోవెళ్ళి నిల బడితే చిల్లర లేదనే మిషతో ఆమెను చివరి వరకూ ఆపి ఎవరూ లేకుండా చూసి గభాలున చెయ్యి పట్టుకున్నాట్ట ఒకడు. ఆమె అంతలో వాడి చెంప ఛెళ్లు మనిపించి ఇంటికివచ్చి ఆ రోజల్లా ఒకటే ఏడుపు...

అమ్మయ్య ! అదుగో విమలాదేవి. పచ్చని పాదాలు కనిపించేట్టు చీర కుచ్చెళ్ళు పైకి పట్టుకుని వేరొక చేతిలో నాలుగైదు ప్యాకెట్లతో దుకాణంలో నుంచి ఇవతలికి వొస్తున్నది.

శంకరం ఆ కొట్లోకి వెళ్ళబోతున్న వాడిలా విసురుగా ముందుకువెళ్లి ఆమె ముందు ఆగిపోయి "హల్లో ! విమలా దేవిగారూ, లోపల మాకు బట్టలేమైనా మిగిల్చారా ? లేకపోతే అన్నీ మీరే కొనేశారా ?" అని అడిగాడు నవ్వుతూ.

ఆమెకూడా నవ్వి చేతిలోని ప్యాకెట్లు కారులో ఉంచుతూ "అతిశయోక్తులు మాట్లాడవద్దని లక్షమందితో లక్షసార్లు చెప్పాను, నేను ..." అన్నది.

శంకరం జుట్టు పైకి సర్దుకుంటూ నవ్వాడు. "రేపు మా చెల్లెలు పుట్టిన రోజు ... దానికేదైనా ఒక టెరిలిన్ చీర కొందామని ఇలా వచ్చాను. అంతలో మీరు కనిపించారు ..." అన్నాడు.

ఆమె వెనుదిరిగి "అయితే, పదండి, నేను సెలక్టు చేస్తాను" అన్నది.

అతని గుండెలు ఝల్లుమన్నాయి. అంతలోనే "ఆహఁ ! ఇప్పుడేమీ వొద్దు లెండి, రేపుదాన్నే తీసుకొచ్చి కొనిపెడ తాను. అన్నట్టు, మీరెందాకా వెడు తున్నారు ?" అన్నాడు.

ఆమె గలగల నవ్వి "నా టేస్టుమీద మీకు బొత్తిగా నమ్మకం లేదన్నమాట. సరే, కానివ్వండి. ఏం చేస్తాం ?.... అన్నట్టు అలా షికారువెళ్లి కాస్సేపు గాలిమేసి వద్దాం, రారాదూ ?" అన్నది.

"ఓ యస్ ... అలాగే ... తప్ప కుండానూ ..." అంటూ అతడు కారెక్కి కూర్చున్నాడు. ఆమె కారు స్టార్టుచేసి ముందుకు పోనిచ్చింది.

కారు మెత్తగా నిశ్శబ్దంగా ముందుకు సాగిపోతున్నదిఅంతలోశంకరం "అబ్బబ్బ! ఈ బాస్‌లున్నారు చూడండి... వీళ్ళతో చెడ్డ పేచీ అండీ... వాళ్ళేం చెబుతారో

వాళ్ళకే తెలియదు. ఈ క్షణంలో ఒక మాట. మనం వెనక్కి తిరగ్గానే మరో మాట. ఉదాహరణకు ఇవాళ మా కంపెనీలో ... అరెరె! నెమ్మది నెమ్మది... అమ్మయ్య! గండం తప్పింది. పాపం! వాడెవడో ఇవాళ్టికి బతికిపోయాడు. అదృష్టవంతుడు" అన్నాడు ముందుకు చూస్తూ.

ఆమె నవ్వి "మరేం భయపడకండి... మనకారు క్రింద ఎవరూ పడరు... అన్నట్టు చెప్పండి ... ఇవాళ ఏం జరిగింది మీ కంపెనీలో?" అని అడిగింది.

"ఓహో! అదా? ఏముంది? నే నివాళ మా ఆఫీసుకు వెళ్ళగానే మా బాస్ నన్ను పిలిచి 'చూడు మిస్టర్ శంకరం! ఆ కలకత్తా పార్టీతో డీల్ [illegible] చెయ్యడం మంచిది. వాళ్ళ [illegible] నాకేమీ నచ్చలేదు' అని [illegible] పరేషాని వచ్చి [illegible] కూర్చో బెట్టు [illegible] పేరు కష్టపడి తెలుసు[illegible] ఇవాళే పోస్టులో వెళ్ళి [illegible] తలనొప్పిగా ఉండటం [illegible] ఇంటికి వచ్చేశాను. అంతలోనే మా బాస్ ఇంటికి కారు పంపించారు. అర్జంటుగా రమ్మంటున్నారని డ్రైవరు తయారు. తొందర తొందరగా బయల్దేరి వెళ్ళేసరికి మళ్ళీ మార్పు. ఆ ఉత్తరం పోస్టులో వెళ్ళకుండా చూడాలి. ఎలా? అక్కడినుంచీ సరాసరి పెద్ద పోస్టాఫీసుకు వెళ్ళాను. అక్కడ పోస్టుమాస్టరు మనకు తెలిసినవాడై వుండి ఒప్పుకోబట్టి సరిపోయింది. లేకపోతే ఆ ఉత్తరం అడంగుకు చేరిందనుకోండి. అంతా గందరగోళం. కంపెనీకి లక్షలు లక్షలు లాస్."

విమలాదేవి నవ్వి ఊరుకున్నది. శంకరం మళ్ళీ "ఈ ఉద్యోగంతో గొప్ప తలనొప్పిగా ఉందండీ. అన్ని బాధ్యతలూ మనవే. ఎక్కడ ఏ పొరపాటు జరిగినా బాస్ బాధపడతాడు. నా మీద ఉన్న అభిమానంవల్ల పైకి ఏమీ అనడనుకోండి. అయినా వెధవది. మనకే బాగుండదు చూడండి" అన్నాడు.

కారు నిర్జన ప్రదేశంలో నది ఒడ్డునే ఆగింది. విమలాదేవి తలుపు తీసుకుని దిగి కొంచెం దూరం నడిచి వెళ్ళింది. శంకరం నుదుటిమీద పడుతున్న జుట్టును పైకి నెట్టుకుంటూ ఆమెను అనుసరించాడు. ఇద్దరూ ఒత్తుగా పెరిగిన గడ్డిమీద కూర్చున్నారు. నది గలగలమని శబ్దం చేస్తూ ప్రవహిస్తున్నది. దూరతీరాలనుంచి గాలి వేగంగా వీస్తున్నది.

శంకరం కాస్సేపు కూనిరాగం తీసి "ఇక్కడ చాలా హాయిగా వుందండీ. పొద్దుగూకులూ ఆ ఆఫీసులో ఏ. సి. రూముల్లో కూర్చోడంవల్ల మా చెడ్డ తలనొప్పిగా వుంటున్నది. ఏమిటో! ఈ ఉద్యోగాలు చెయ్యకపోతేనేమో రోజులు గడవ్వు" అన్నాడు.

విమలాదేవి నవ్వి "మీరేమో అలా అంటున్నారు. ఉద్యోగాలు లేక అలమటించి పోయేవారు కోకొల్లలుగా వున్నారు దేశంనిండా. నెలకు కేవలం ఎనభై, వంద రూపాయలు యిస్తే ఎటువంటి పని అయినా చేస్తామని ఘోష పెడుతున్నారు" అన్నది.

"మీరు చెప్పిందీ నిజమే. కాదనను. కాని, యిలా ప్రాస్పెక్టివ్ యంగ్ మెన్ ఉద్యోగాలకోసం చదవడం, చదువు కాగానే ఉద్యోగాల్లేక బాధపడటం బొత్తిగా బాగులేదు. నిజానికి నెలకు వంద రూపాయలతో ఒక గ్రాడ్యుయేట్‌నో పోస్టు గ్రాడ్యుయేట్‌నో కొని పారేసి ఏ టైపు మెషీనుముందో, ఏ ఫైళ్ళ కట్టలముందో కూర్చోబెట్టి దిగ్బంధనంచేసి అతన్ని జీవిత పర్యంతమూ గానుగెద్దులా తయారు చెయ్యడం చాలా తేలిక ఈ రోజుల్లో. ఇక వాడెంత తెలివిగల వాడన్నా కాని వ్వండి. సాలెగూట్లో చిక్కుకున్న చిన్న పురుగులాగా తన్నుకు చావవలసిందే అనుకోండి. పైకి రావడం, తెలివితేటలుపయోగించడం, పేరు తెచ్చుకోడం అన్నీ బంద్. ఇక వాడి ఆలోచనలూ, తెలివితేటలూ అన్నీ అధికారుల మెప్పు సంపాదించడంలోనూ, తోటి వారిపట్ల అధికారుల అభిప్రాయాలను కాదుమాదు చెయ్యడంలోనూ, ఇంక్రిమెంట్లు సంపాదించుకోడంలోనూ వినియోగిస్తారు. దాంతో జీవితంలో అన్నీ వాల్యూస్ మట్టిపాలే యిక."

విమలాదేవి నెమ్మదిగా "నిన్న ఉదయం తొమ్మిది గంటల వేళ మా యింటికో కుర్రవాడు వచ్చాడు. మా నాన్నగారిని ఆశ్రయించి ఏదో చిన్న ఉద్యోగం సంపాయిద్దామని వచ్చాడు. నేను మేడమీద గదిలో చదువుకుంటున్నాను అప్పుడు. అంతా పై నుంచే విన్నాను. నాకు చాలా జాలి వేసింది" అన్నది.

శంకరం ముందుకు వంగి "ఏం జరిగిందేమిటి?" అని అడిగాడు.

"ఏముందీ? మామూలు బాధలే. అతను బి. ఏ. ప్యాసయ్యాట్ట. తండ్రి లేడుట. చిన్నప్పటినుంచీ వారాలు చేసుకుని చదువుకున్నాట్ట. వాళ్ళ వూళ్ళో తల్లీ, పెళ్ళి కావలసిన చెల్లెలూ వున్నారట. డిగ్రీ తీసుకుని సంవత్సరం గడిచిందట. అప్పటినుంచీ ఎన్నో ఉద్యోగాలకు అప్లయి చేశాట్ట. ఒక్కటీ రాలేదుట."

"తర్వాత?" అని అడిగాడు శంకరం నేల చూపులు చూస్తూ.

"నాకు ఒకచోట నవ్వు కూడా వచ్చింది. పాపం! ఎవరో రెణ్ణెల్లక్రిందట ఇంటర్వ్యూకు పిలిస్తే పొంగిపోతూ ఖర్చులన్నీ పెట్టుకుని వెళ్ళాట్ట. అక్కడవారు అతన్ని 'మెడగాస్కర్' ఎక్కడ ఉందనీ, భారతదేశం ఆటంబాంబు తయారు చెయ్యాలా అక్కర్లేదా" అనీ యిటువంటి ప్రశ్నలు వేశారుట. నిజానికి మామూలు టైపిస్టుగాడికి ఆ వివరాలన్నీ ఎందుకు చెప్పండి?"

శంకరం నుదుట పట్టిన చెమటను తుడుచుకుంటూ "అవునవును. టైపిస్టు ఉద్యోగానికి వెళ్ళిన వాణ్ణి ఆ ప్రశ్నలు వెయ్యడం దారుణమే" అన్నాడు కంగారుగా.

ఆమె మళ్ళీ "అంతే కదండీ మరి? అతని పని ఏమిటి? వాళ్ళు చెప్పింది

చెప్పినట్టు సైవు చేసి పెట్టడం. వాళ్ళు 'భారతదేశం అటంబాంబు తయారు చెయ్యక తప్పదు' అని ఉద్ఘాటించారను కోండి, అతడలాగే సైవు చేస్తాడు. అంతేగా ?" అన్నది.

శంకరం మళ్ళీ నుదురు తుడుచు కుంటూ "అంతే... అంతే..." అన్నాడు.

విమలాదేవి కళ్ళు పెద్దవి చేసుకుని చూస్తూ "మీకు చెమట పడుతున్న ట్టుందే. ఒంట్లో బాగా లేదా ?" అని అడి గింది.

"అబ్బే ! ఇప్పుడు బాగానే వుందండీ, పొద్దున కొంచెం తలనొప్పితో బాధపడ్డా ననుకోండి. ఈ సీజన్ అంతే నండీ..." అన్నాడు శంకరం.

ఆమె కొంచెం సేపాగి "సరే. ఇక మా నాన్నగారేమో అంతా విని 'నేనేమీ హెల్ప్ చెయ్యలేను నాయనా ! నన్ను బాధ పెట్టకు' అని పదే పదే చెప్పారు. కాని అతను వినిపించుకుంటేనా ? 'మీరు న్యాయం చెయ్యకపోతే ఎవరు చేస్తారు సార్ ! మీమీద కొండంత ఆశ పెట్టుకుని వొచ్చాను సార్, మీ పేరు చెప్పుకుని మా అమ్మా, చెల్లెలూ, నేనూ హాయిగా బతుకుతాం సార్, మీరు చెయ్యకపోతే నాకిక ఆత్మ హత్య తప్ప వేరే శరణ్యం లేదు సార్. నన్ను కాపాడండి సార్. అని ఒకటే గొడవ పెట్టేశాడు. మా నాన్నగారికి చివరలో కోపం కూడా వచ్చింది. 'చెప్పేది నీక్కాదుటయ్యా ! అలా విసి స్తావేం ? వెళ్ళు వెళ్ళు' అని కసి కొట్టారు పాపం. నాకు మహా జా వేసింది చెప్పొద్దూ. క్రిందకి దిగివచ్చి నేను జోక్యం కలిగించుకుని మా నాన్న గారికి రెండు మాటలు చెబుదామను కున్నానుకూడా. కాని మా నాన్న అంటే నాకు భయం బాబూ ! ఆయన ముందు ఇటువంటి విషయాలు మాట్లాళ్ళేను... అందువల్ల పైనించి అంతా వింటూ ఉండి పోయానంతే..." అన్నది.

శంకరం చొక్కా చేతి మడతలువిప్పి మళ్ళీ పెట్టుకుంటూ "మీరప్పుడు దిగి వచ్చి ఒక్కమాట చెప్పి ఉండవలసింది.



నిజానికి అతనెంత బాధల్లో వున్నాడో పాపం" అన్నాడు.

విమలాదేవి అదోక రకంగా నవ్వింది "బోలెడంత మందికి బోలెడన్ని బాధలుంటాయి. అందరికీ మన మెక్కడ సాయపడగలం చెప్పండి. అతనీసారి మళ్ళీ వస్తాడేమో, పోనీ మీ దగ్గరికి పంపి స్తాను. మీ కంపెనీలో ఏదయినా ఏర్పాటు చేయించండి. మీ బాస్ కు మీమీద అభిమానం కదా ! పైగా మీరు చాలా పెద్ద హోదాలో ఉన్నారు కూడాను..." అన్నది.

శంకరం మళ్ళీ "అలాగేలెండి. ఈసారి అతను వొస్తే అలాగే ఆలోచిద్దాం. కాని మీ రా సమయంలో క్రిందికి దిగి రానే లేదా ?" అని అడిగాడు.

ఆమె తల తిప్పుతూ "లేదండీ. నిజం అసలు గదిలోనుంచి యివతలికే రాలేదు. చెప్పానుగా ? మా నాన్నగా రంటే నాకు మొదటి నుంచీ భయం. ఎప్పుడన్నా షాపింగ్ కు వెళ్లాలి అనిపించి నప్పుడు యిక నా యిష్టం. అడిగీ అడ గానే నవ్వుతూ ఎంత డబ్బయినా ఇచ్చే స్తారు. కాని యిటువంటి విషయాలు ఆయనముందు మాట్లాడేందుకే నాకు భయం బాబూ !" అన్నది.

శంకరం తేరుకుని చప్పరించి "మీరే మనుకున్నా సరే. ఆ సమయంలో కిందికి వొచ్చి మీ నాన్నగారితో ఒకమాట అని వుండవలసింది. అది నా అభిప్రాయం సుమండీ" అన్నాడు.

ఆమె సర్దుకుని కూర్చుని "సరే! ఇప్పుడీ విషయా లెందుకులెండి. టాపిక్ మారుద్దాం. అన్నట్టు రేపు మీ చెల్లెలు పుట్టిన రోజన్నారు. ఏమన్నా హడావిడివుంటుందా"! అని అడిగింది.

"ఆఁ! పెద్ద హడావిడి ఏమీ వుండదులెండి. దాని స్నేహితురాళ్ళు కొందరు వస్తారు. రోజల్లా మేడమీదపడి కబుర్లతో, ఆటపాటలతో కాలక్షేపం చేస్తారు."

"నన్ను పిలవరా ఏమిటి?"

"మిమ్మల్ని పిలవక పోవడమా? భలేవారే మీరు" అంటూ అతడు కాస్సేపాగి "అయినా ఈ కరువుకాలంలో గవర్నమెంటువాళ్ళు నెత్తిన నోరు పెట్టుకుని 'పొదుపు చెయ్యండహో' అని ఘోషపెడుతూ వుంటే మనం పెద్ద ఎత్తున యిటువంటివి చెయ్యడం నాకు బొత్తిగా నచ్చదు సుమండీ. ఎంత వేస్టు... ఎంత వేస్టు... పైగా ఆ కేకులు కొయ్యడం, 'హ్యాపీ బర్త్‌డే' పాటలూ యివన్నీ నాకు అస్సలు గిట్టవు" అన్నాడు.

"సరే, మీ రలా అంటున్నారు. ఎవరికి చేతనైనంతలో వారు అటువంటివి చేసుకుంటూ వుంటారు. నా పుట్టిన రోజు వచ్చే నెలలో వస్తుంది. మా నాన్నగారు గొప్ప హడావిడి చేస్తారు. ఊళ్లో అందర్నీ పిలుస్తారానాడు. ఇక మా బంగళా అంతా రంగురంగుల లైట్లతో వెలిగిపోతూ వుంటుంది. పెద్ద ఎత్తున పార్టీ వుంటుంది. ఇక రాత్రికి ఏ భరతనాట్యమో, పాట కచేరీయో ఉండి తీరవలసిందే. మీ రన్నారే, బర్త్‌డే కేకులూ, పాటలూ అవన్నీ ఉండితీరవలసిందే. ఎక్కడ లోటు జరిగినా మా నాన్నగారు ఒప్పుకోరు."

"మీరు కోటీశ్వరులకు ఒక్కగానొక్క కూతురు. కాబట్టి అన్నీ సలక్షణంగా జరుగుతాయి. చిటికెలో పనులు చేసి పెట్టేందుకు నౌకర్లూ చాకర్లూ..."

"మీకు మాత్రం లోటేమిటి? మీ కంపెనీలో ఎవరు మీరు చెప్పిన పని చెయ్యరు గనుక? హోదా వుంది. పలుకుబడి వుంది. పెద్ద జీతం వుంది. పోస్టుమాస్టరు దగ్గర్నుంచీ స్టేషను మాస్టరుదాకా అందరూ మీ స్నేహితులే కదా! మీకేం తక్కువ!"

"అవుననుకోండి. కాని చెప్పాను గా? ఈ ఆడంబరాలంటే నాకాస్త ఇష్టం ఉండదని..."

"అలా అంటే నేనొప్పుకోను. పుట్టినరోజు పండుగ చేసుకునేందుకు ఇష్టం లేక పోవడమేమిటీ? ఇప్పుడా కుర్రవాణ్ణే తీసుకోండి. అదే, మా నాన్నగారి దగ్గరికి వచ్చి ప్రాధేయపడ్డాడే... అతని చెల్లెలు పుట్టిన రోజనుకుందాం. పాపం! వాళ్ళేం చెయ్యగలరు చెప్పండి. ఒక చీరె ముక్క కూడా కొనిపెట్టలేరు అటువంటి వాళ్ళు.

"ఓహో! అన్నట్టు మాచెల్లి ఇవాళే పుట్టింది..." అనుకుని ఊరుకుంటారు. కాని మీ విషయం అలాకాదే. ఇవాళే టెరిలిన్ చీరె కొనేందుకు బయల్దేరారు. దానికే వందరూపాయలు ఖర్చు కదా! ఇక ఇంట్లో ఎంత లేదనుకున్నా పదిపదిహేను మందికి – ఆ పిల్ల స్నేహితురాళ్ళకయినా, విందు చేస్తారు. ఎంత చెట్టుకు అంతగాలి. ఏమంటారు?"

శంకరం నవ్వాడు. "మీరలా చెబుతుంటే నేనింకేమనగలను? అవుననంటాను" అన్నాడు.

"అలా దారికి రండి. అన్నట్టు మీరు పిలవకపోయినా రేపు నేనూ వొస్తాను మీ ఇంటికి. మీ చెల్లెల్ని చూడాలి. ఆ అమ్మాయి ఏం చదువుకుందేమిటి?"

శంకరం ఎటో చూస్తూ ఆ ప్రశ్న వినిపించుకోలేదు.

ఆమె మళ్ళీ "ఏమండీ! మిమ్మల్నే... ఏమిటలా ఆలోచనలో పడ్డారు? నేనడిగేది వినిపించిందా?" అని అడిగింది.

అతడు ఉలిక్కిపడి "ఏమిటీ? ఏమన్నారు? మా చెల్లి ఏంచదువుకుందనా? బి. ఎ. చదువుతున్నదింకా... మరో సంవత్సరం గడిస్తే దానికోర్సు పూర్తవుతుంది" అన్నాడు.

ఆమె హఠాత్తుగా "అదుగో... అలా చూడండి... వర్షంకమ్ముకుని వొస్తున్నది. మనం త్వరగా లేవడం మంచిది..." అన్నది లేచి నిలబడుతూ...

శంకరం కూడా లేచాడు. ఇద్దరూ ఉరుకులు పరుగులుగా కారు దగ్గరికి వచ్చేసరికి రాళ్ళతో కొట్టినట్టుగా వర్షం ప్రారంభమైంది. ఇద్దరూ కారులో ఎక్కి కూర్చున్నారు. ఆమె త్వరత్వరగా కిటికీల అద్దాలు పైకి ఎత్తుతూ "అన్నట్టు నేను కొన్న చీరెలు చూస్తారా? అని అడిగింది.

శంకరంనవ్వి చేతివ్రేళ్ళ మెటికలు విరుచుకుంటూ "తప్పకుండా ఏవీ చూపించండి..." అన్నాడు.

ఆమె నెమ్మదిగా ఒక్కొక్క పేకెట్టూ విప్పి చూపించింది. ఒకటి గులాబీ రంగు టెరిలిన్ చీరె... రెండవది ఓస్నిసిల్కు చీరె... మరొకటి కలనేత చీరె... దాని వాలకం చూస్తే చాలా ఖరీదైన దనిపిస్తున్నది... వాటితో పాటు సంచీమీద వున్న బిల్లును కూడా చూశాడు శంకరం. మూడువందల యాభై రూపాయలు...

ఆమె "ఎలా వున్నాయి?" అని అడుగుతూ వాటిని మళ్ళీసంచుల్లో సర్దేసింది.

అతడు తలవూపుతూ "చాలా... చాలా... బాగున్నాయి..." అన్నాడు.

బయట ఆకాశానికి చిల్లి పడినట్టు రొద చేస్తూ వర్షం. విసురుగా వీస్తున్న చల్లని గాలి. సమస్యల సాలె గూటిలో చిక్కుకున్న సామాన్య మానవుడి అంతరంగంలా ఆ మేఘాల చాటున గొప్ప అల్లకల్లోలం. ఉండి ఉండి ఉరుములూ మెరుపులూ...

కారు అద్దం క్రిందచక్కని మంచి గంధం ఫ్రేములో చిన్నసైజ్ ఫొటో ఒకటి వుంది. ఆ ఫొటోలో ఉన్నవాడొక స్ఫురద్రూపి అయిన యువకుడు. అతనివి పెద్ద పెద్ద కళ్ళు. విశాలమైన నుదురు. కళ్ళలో గొప్ప తేజస్సు.

శంకరం 'ఈ ఫోటో ఎవరిదండీ విమలాదేవి గారూ ?' అని అడిగాడు ముందుకు వంగి.

ఆమె యిటు చూసింది. అంతలో ఆమె బుగ్గలు ఎర్రబడ్డాయి. తలవొంచుకున్నది.

'ఓహో ! అర్థమైంది లెండి. అయిన వివరాలు విన కుతూహలం బయ్యేడివి' అన్నాడు శంకరం నవ్వుతూ.

ఆమె ఆ ఫోటో చేతిలోకి తీసుకుని పమిట కొంగుతో దాన్ని తుడిచి అవతల వుంచి 'మా బావ. ఇప్పుడమెరికాలో పర్యటన చేస్తున్నాడు. మొన్న మొన్నటి దాకా ఈయన కూడా మీలాగే ఒక పెద్ద కంపెనీలో వుండేవారు. మిమ్మల్ని మీ బాస్ అభిమానించినట్టుగానే ఆయన్ని ఆయన బాస్ విపరీతంగా అభిమానించేవాడు. ఇప్పుడాయన్ను అమెరికాలో కంపెనీలు పనిచేసే తీరుతెన్నులు పరిశీలించి రావడానికి పంపించారు. వచ్చే డిసెంబర్‌లో, అంటే యింకా ఎన్నాళ్ళుంది చెప్పండి–' అంటూ ఆగి వ్రేళ్లు ముడిచి లెక్క వేసుకుని నిట్టూర్చి 'ఇంకా మూడు నెలలు. మూడు నెలల్లో వస్తానన్నమాట. ఇవిగో యింకా ఫోటోలున్నాయి. ఇవి చూడండి. ఆయన నయాగరా ఫాల్స్ దగ్గర నిలబడి తీయించుకున్నదిది. ఇది వైట్ హౌస్ ముందు నిలబడి తీయించుకున్నది. ఇదేమో. పెన్సిల్వేనియాలో ఒక పెద్ద ఫరంలో ఎవరితోనో మాట్లాడుతూ తీయించుకున్నది. ఇది ఇంటర్నేషనల్ ఫేర్‌లో. ఇలా చాలా పంపించాడు. ఆయనేమో అలా హాయిగా ఆ కంట్రీ అంతా జల్సా రాయుడిలా తిరుగుతున్నాడు. నేనేమో యిక్కడే వున్నాను' అని అంతలోనే దూరంగా జలార్ద్రమైన మేఘాల వంక చూస్తూ కూర్చుండి పోయిందామె.

శంకరం వరసగా ఆ ఫోటోలన్నీ చూశాడు. తర్వాత వాటిని అక్కడే వుంచి నిట్టూర్చాడు. ఇద్దరూ అలా చాలా సేపు నిశ్శబ్దంగా కూర్చుండిపోయారు. కారు అద్దం మీద నీళ్ళను తుడుస్తున్న సాధనం చేసే చిన్న శబ్దం, బయట వర్షం పడుతున్న సవ్వడి, సన్నగా కీచురాళ్ళ చప్పుడూ తప్ప మరేమీ వినిపించడం లేదు.

అంతలో ఆమె కారుస్టార్టు చేస్తూ 'ఇక వెళ్ళిపోదాం. లేకపోతే "షాపింగ్ యింతసేపా ?" అని మా నాన్నగారు కోప్పడతారు' అన్నది.

శంకరం మెదలకుండా కూర్చున్నాడు. అతని కళ్ళముందు నీళ్ళతో నిండిన అద్దంలో కొన్ని దృశ్యాలు కనిపిస్తున్నాయి. తన వూర్లో అన్ని ఆశలూ తనమీదనే పెట్టుకుని దినమొక యుగంగా చాలీ చాలకా, తినీ తినకా కాలం గడుపుతున్న తల్లి నీళ్లు నిండిన కళ్ళతో చూస్తూ కనిపించింది. పోయిన సంవత్సరం యిదే రోజున – సరిగ్గా యిదే రోజున – చనిపోయిన చిన్న చెల్లాయి రూపం అస్పష్టంగా కనిపించింది. ఉన్న కాస్త పొలమూ ఒక యేడు పండితే మరుసటి యేడు ఎండుతుంది. బాగా పండిన ఏడుకూడా రైతు సగం ధాన్యం ముందే దాచుకుని మిగిలిన దాన్లో సగం మలిచిపోసి ఇంకా సణుగుతూనే వుంటాడు. తన వూరి చెరువు ఎప్పుడూ నిండదు. తమవైపు పొలాలు ఎప్పుడూ బాగా పండవు.

ఆమె కారు ఆపి 'ఈ వర్షంలో తడుస్తూ ఎలా వెడతారు ? నేను మీ యింటి దగ్గిర డ్రాప్ చేస్తాను. చెప్పండి ఎటు వెళ్ళాలో' అన్నది.

శంకరం ఉలిక్కిపడి 'ఇప్పుడే ఇంటికి వెళ్ళను లెండి, ఇక్కడ ఒక చిన్న పని వుంది. నేనా పని ముగించుకుని ఏ టాక్సీలోనో వెడతాను లెండి. వుంటాను మరి.' అంటూ దిగి ఒక హోటలు గుమ్మం ముందుకు పరిగెత్తి పోయి నిలబడ్డాడు.

ఆమె కారు స్టార్టు చేసి వేగంగా ముందుకు వెళ్ళి పోయింది. ఆమె ఒకసారి వెనుదిరిగి చూసి నవ్వినట్టు నీళ్ళతో నిండిన ఆ అద్దంలో గుండా అతనికి స్పష్టంగా కనిపించింది.

శంకరం అంతలో అకస్మాత్తుగా నీరసపడిపోయాడు. అతి ప్రయత్నం మీద హుషారుగా ఉందామనుకుని ఈలవేస్తూ లోపలికి వెళ్ళి కూర్చుని జేబులు తడువుకుని సర్వరుతో 'ఒక కాఫీ' అని చెప్పి బల్లమీద వ్రేళ్ళతో తబలా వాయిస్తూ పైకి చూస్తూ వుండి పోయాడు.

వేడి వేడి కాఫీ తాగిన తర్వాత కూడా అతనిలో మునుపటి హుషారు రాలేదు. నిన్న ఉదయం తొమ్మిది గంటలవేళ ఆ కోటీశ్వరుడికి యింటికి వెళ్ళి ఏ చిన్న ఉద్యోగమయినా సరే యిప్పించండి అని ప్రాధేయపడటం గుర్తుకు వచ్చింది. కాఫీ కప్పు బల్లమీద వుంచుతూ 'ఎంత ప్రమాదం జరిగిపోయింది. ఆయన విమలాదేవి నాన్నగారా ?' అనుకున్నాడు.

తర్వాత దాన్ని మరిచి పోయేందుకు చాలాసేపు సన్నగా ఈల వేశాడు. కాస్సేపాగి అక్కడ వరుసగా వున్న సినిమా పోస్టర్లు అన్నీ పేర్లతోసహా చదివేశాడు. చివరకు ఏమీ తోచక బిల్లు చెల్లించి బయటికి వచ్చాడు.

వర్షం జోరు తగ్గింది. కాని యింకా జల్లు సన్నగా పడుతూనే వుంది. చెయ్యి బైటికి చాపి 'ఆఁ: ఈ జల్లు ఒక లెక్కా మనకు' అనుకుని అలాగే నడక సాగించాడు. ఎన్నడూ లేనిది ఒక సిగరెట్టు కాలుద్దామనిపించింది. హోటలు పక్కనే వున్న కొట్లో ఒకే ఒక్క చార్మినార్ సిగరెట్ కొనుక్కుని తాటితో వెలిగించుకున్నాడు. ఘాటైన పొగ గుండెల్లోకి వెళ్ళగానే దగ్గు వచ్చింది. ఒక్కక్షణం ఉక్కిరి బిక్కిరైపోయాడు. తర్వాత సర్దుకుని మళ్ళీ ఈలవేస్తూ పేవ్‌మెంటు మీద ముందుకు సాగి పోయాడు.

లారీ ఒకటి వేగంగా నీళ్ళను చిందగొడుతూ పేవ్‌మెంట్ పక్కగా దూసుకుపోయింది. అతని ఒకే ఒక్క మంచి ప్యాంటూ, కోటునిండా బురదనీళ్ళు చుక్కలు చుక్కలుగా పడ్డాయి. అతడు నవ్వుకుని 'బంగారు తండ్రీ ! పిల్లా

పాఠకులకు

దీపావళి శుభాకాంక్షలు

# ఏషియాటిక్ ట్రేడర్స్ (రిజిష్టర్డు)

కాంగ్రెస్ ఆఫీస్ రోడ్,
**విజయవాడ-2**
ఫోన్: నెం. 6365

సుల్తాన్ బజార్,
**హైదరాబాదు-1**
ఫోన్: నెం. 42187

***

డిస్ట్రిబ్యూటర్స్:

**యాబట్ లేబరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్: బొంబాయి**

**డాల్ఫిన్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్: కలకత్తా**

**జాన్సన్ అండ్ జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: బొంబాయి**

పావలతో, బ్యాంక్ ఎకౌంట్లతో ఏర్పడ్డ దువు గాక" అని ఆ లారీ వాణ్ణి తిరించి సిగరెట్ పారేసి మరికాస్సేపటికి గదికి చేరుకున్నాడు.

తలుపు తీయగానే ఒక కవరు కనిపించింది. అతడు వొంగి దాన్ని చేతిలోకి తీసుకుని వాణికే ప్రేళ్ళతో దాన్ని చింపాడు. తర్వాత స్విచ్ వేస్తే లైటు వెలగలేదు. కరెంటు లేదేమో!


అతడా ఉత్తరాన్ని వెంటనే చదవేందుకు యిష్టపడక అలాగే కిటికీలో నుంచి రెండుమూడు నిమిషాలసేపు ఏదో నోటికొచ్చిన సినిమాపాట పెద్దగా పాడాడు.

ఎదురింటివారి అమ్మాయి గుమ్మంలో నిలబడి తన వంకనే చూస్తూ వుండటం గమనించి అంతలో సిగ్గుపడి పోయాడు. తర్వాత కిటికీ తలుపులు మూసి నెమ్మదిగా ఆవుత్తరం ఆ మందమైన వెలుతురులో చదువుకున్నాడు.

41 క్షణంలో అతని కళ్ళలో నీళ్ళు తిరిగాయి. నిట్టూర్చి అటూ ఇటూ తిరుగుతూ వాణికే కంఠంతో "థ్యాంక్యూ. విమలాదేవీ. థాంక్యూ వెరీ మచ్. నేనుమళ్ళీ నిన్నెప్పుడూ చూడను. మాట్లాడించను. నీతో చెప్పినవన్నీ అబద్ధాలు. క్షమించమనిఅడిగేందుకుకూడా నీ ముందు పడను!" అనుకున్నాడు.

అంతలో లైటు వెలిగింది.

□□□



# మృత్యు దేవత కరుణ

మెరయు దరహాసితాల తరళించు ముత్యాల
సరముతో, గౌరవాదర భరిత వీక్షతో
మృత్యు దేవత నను సమీపించె నొక రాత్రి
నిత్య నీరవత కమనీయ గానమ్ముతో!

"పూల పల్లకి తెచ్చి మ్రోల నిలిపితి, మనికి
లీల చిత్ర మహేంద్ర జాలమ్ము! చాలులే!
వేళయ్యె! ముగియించి, వేం చేయుమిక నోక
వీశ్వరా!" యనె మో మొకింత ఓరగవాల్చి.

"నిరతిశయ సౌందర్య నిధివి నీ వతిలోక
కరుణామయివి గదా! వరహీర రాకకై
నిరత మీక్షింతు నే నరుదెంచి నంతనే
నీ వెంటనే వత్తు! నిశ్చయమ్మే!" యంటి.

"ఘన రమ్య మా సమాగ మనోత్సవమ్మయిన
గాని, రా" ననియె! గద్గద ఖిన్నయైపోయె!
గతియించె నెంతయో కాలమ్మయిన, నీవు
కనుచూపు మేరలో కాపరాలేదయో!

పి. గణపతి శాస్త్రి